# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 3 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5




సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు పాపన్నగౌడ్ 3

## రాష్ట్రంలోనే మొదటి స్థానం

# కామారెడ్డి రోడ్ రవాణా శాఖ



### కమర్షియల్ వాహనదారులు క్రమం తప్పకుండా టెక్స్‌లు చెల్లించుకోవాలి కామారెడ్డి రోడ్డు రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 2.** కామారెడ్డి జిల్లా రోడ్డు రవాణా శాఖ కార్యాలయం వివిధ పన్నుల వసూళ్ళలో ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ కు 92.4 శాతం పూర్తిచేసి రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని దక్కించుకుందని కామారెడ్డి రోడ్డు రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ పన్నుల రూపంలో గత 2023 - 2024 సంవత్సరం లో 63 కోట్లు వసూలు చేయగా దానికి 16 శాతం జోడించి ప్రభుత్వం ఈ సంవత్సరం 73 కోట్ల టార్గెట్ ను విధించిందని అందులో 24 - 25 సంవత్సరానికి గాను 68 కోట్ల 19 లక్షల రూపాయల పన్నులు వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 5.03 శాతం ఎక్కువగా పన్నులు వసూలు చేశామన్నారు. ఈ సంవత్సరంలో వసూలు చేసిన వివరాలను ఆయన వివరిస్తూ క్వాటర్ టెక్స్ లో 9 కోట్ల 88 లక్షల 55,000 వసూలు చేశామని, లైఫ్ టాక్స్ లో 38 కోట్ల 34 లక్షల 34 వేల రూపాయలను వసూలు చేయడం జరిగిందన్నారు. ఫీజుల రూపంలో ఏడు కోట్ల 35 లక్షల 47,000, సర్వీస్ చార్జీల రూపంలో రెండు కోట్ల పదారు లక్షల89,000, గ్రీన్ టాక్స్ రూపంలో 79 లక్షల 83000, ఇన్ఫోసిమెంట్ ఆధ్వర్యంలో 9 కోట్ల 63 లక్షల 91 వేల రూపాయలను వసూలు చేయడం జరిగిందన్నారు. వీటన్నిటికీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల సహకారంతో తాము పన్నులను వసూలు చేయడం ..మిగతా 3లో



## సన్న బియ్యం పథకాన్ని

# ప్రారంభించిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 2.** బుధవారం రోజున ప్రజా పంపిణీ దుకాణం 14 కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా పంపిణీ దుకాణం సందర్శించి సన్న బియ్యం పథకము ప్రారంభించారు మరియు బియ్యం యొక్క తూకమును నాణ్యతను పరిశీలించారు మరియు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడగా వారు సన్నబియ్యము పంపిణీ గురించి తమ సంతృప్తిని తెలియజేశారు. మరియు జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రజా పంపిణీ దుకాణాలలో అధికారులతో అనగా ఆర్డీవోలు జిల్లా పౌరసరఫరాల అధికారి. సహాయ పౌర సరఫరాల



అధికారి తహసిల్దార్లు డిప్ టీ తహసిల్దారులు డిటిసిఎస్ మరియు ఆర్ఐలతో తనిఖీలు చేయించారు అందులో భాగంగా లబ్ధిదారులు వారి యొక్క కుటుంబ సభ్యులు అందరూ కడుపునిండా తింటున్నామని వారి యొక్క సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## అంబేద్కర్, జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాలను

# ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 2.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత హాల్లో ఎస్సీ,బిసి సంఘాలతో పాటు విద్యార్థి సంఘాల నాయకులతో ఈ సమావేశం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ, బీసీ సంఘాలతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిషేదిత అల్ఫ్రజోలమ్ అమ్మకం కొనుగోలు నిందితుల్లో

# ఏ ఫోర్ నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 2.** మార్చి 30న నిషేదిత అల్ఫ్రజోలమ్ కలిగి ఉన్న, తయారీ, వ్యాపారం చేయుచున్న కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైమ్ నెంబర్, 58/2025 యు/ఎస్ 8(సి), 22(సి), 29 ఎన్ పి డి ఎస్ యాక్ట్ మద్నూర్ పోలీసు స్టేషన్ లో నమోదు అయిన కేసులో నిషేదిత అల్ఫ్రజోలమ్ కలిగి ఉన్న , తయారీ, వ్యాపారం చేయుచున్న ముగ్గురు (3)ని తేదీ 30.03.2025 నాడు అరెస్ట్ చేసిన విషయం తెలిసినదే. ఈ కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడు ఎ 4 నిందితుడైన శ్రీనివాస్ గౌడ్ హైదరాబాదు నుండి ఎ 3 అయినా బొడ్డు కృష్ణ దగ్గర టెంపుల్ ఆర్గానిక్ ల్యాబ్ నుండి ప్రభుత్వ నిషేధిత అల్ఫ్రజోలమ్ కొనుగోలు చేసి అతనికి సంబంధించిన కల్లు దుకాణంలోని కల్లు లో ఆల్ఫా జోలును కలిపి అమ్మి అధిక లాభాలు సంపాదించినాడు. ప్రజల ప్రాణాలకు హాని కలిగే విధంగా అల్ఫ్రజోలమ్ కలిపి కల్లు ను అమ్మిన నిందితుడు అయినా శ్రీనివాస్ గౌడ్ ను పట్టుకొని బుధవారం తేదీ 02.04 .2025 నా రిమాండ్ తరలించడం జరిగిందని అని ఎస్పి తెలిపారు. నిందుతుడు వివరాలు, ఎ 4 – పైయ్యర్ల శ్రీనివాస్ గౌడ్ తండ్రి: వెంక గౌడ్, వయస్సు: 41 సంబీలు, వృతి: రిపోర్టర్ (ఈ టీవీ ప్రింట్ అండ్ ఎలెక్ట్రనిక్స్ మీడియా), నివాసం: ఇంటి న%శీ%. 4-46/1/1 మద్నూర్ గ్రామం నిందుతుడు దగ్గర నుండి స్వాధీన పరుచుకున్నవి , ఒక మొబైలు ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.



కామారెడ్డి జిల్లాలో నీషేదిత మత్తు పదార్థాలు కలిగి వున్న, సరఫరాచేసిన, అమ్మిన, వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు.



## పిల్లల్లో బుద్ధి మాద్యాన్ని సంవత్సరంలోపే గుర్తించాలి

### కామారెడ్డి ఐఎంఎ సభ్యులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 2.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రపంచ అటిజం దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నుండి ఉదయం ఏడు గంటలకు నిజాంసాగర్ ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రజలకు ఆర్టిజంపై అవగాహన కలిగించేందుకు ఈ ర్యాలీ చేపట్టడం జరిగిందని, ఆటిజం తో బాధపడుతున్న పిల్లలను తొందరగా గుర్తించి వైద్యం చేస్తే మెరుగయ్యే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలను గమనిస్తూ ఉండాలని మిగతా పిల్లల కంటే ఆటిజం ఉన్న పిల్లలు బుద్ధి మాద్యాన్ని కలిగి ఉంటారని, మిగతా పిల్లల కంటే విరుద్ధంగా ఉంటూ నవ్వడం, నడవడం తదితర వాటిలో మన వెంటనే పిల్లలను గుర్తుపట్టవచ్చని నాలుగు ఐదు నెలల లోనే వారికి ఈ అంశాలు బయటపడతాయని దాన్ని గుర్తించి వైద్యం చేయిస్తే నయమవుతుందన్నారు. వయసు పెరిగే కొద్దీ బుద్ధి మాధ్యం కూడా పెరుగుతుందని తద్వారా పిల్లలు అందరి పిల్లల కాకుండా చురుకుదనాన్ని కోల్పోతారన్నారు. ఈ ఆటిజం లక్షణాలు ఎక్కువగా మేనరికం పెళ్లిళ్లతో వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రజలు ఈ విషయాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాధా రమణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరవింద్ కుమార్ గౌడ్, డాక్టర్ వెంకటేశ్వర గౌడ్, డాక్టర్ వెంకట్, డాక్టర్ పుట్ట మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ పరిధిలోనే కొనసాగించాలి

**నాగిరెడ్డి పేట్,ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ సంస్థకు అప్పజెప్పకుండా సొసైటీ పరిధిలోని కొనసాగించాలని బుధవారం తహశీల్దార్ శ్రీనివాసరావుకు మండల రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు గత కొన్నేళ్లుగా సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేశారని, ప్రభుత్వం మహిళా సమాఖ్య సంఘాలకు అప్పగించడం వలన సమస్యలు వెలువడే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాలను సొసైటీ పరిధిలోనే కొనసాగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో ప్రపంచ ఆటిజం దినోత్సవంపై అవగాహన





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నగరంలోని మారుతినగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాలలో బుధవారం ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటిజం అనేది ప్రతి 4,000 మంది పిల్లల్లో ఒకరికి వస్తుందని దీనిపై ఎన్నో అధ్యయనాలు జరిగినప్పటికీ ఆర్టిజం పిల్లలు ఏ కారణం వల్ల పుడతారో ఏ కారణాల వల్ల పుడతారో తెలవలేదని చాలామంది చాలా విధాలుగా అపోహలు పడతారని ప్రధానంగా ఆటిజం పిల్లలు అధికంగా పోన్ వాడడం వల్ల,జన్యుపరమైన లోపాల వల్ల ,తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు వచ్చే జాండీస్ వల్ల,పౌష్టికాహార లోపం వల్ల ఆటిజం పిల్లలు పుడతారని ప్రజలు అపోహబడుతారు కానీ వీరు ఏ కారణాల వల్ల పుడతారు అనేది ఇంతవరకు ఏ అధ్యయనం నిరూపించలేదన్నారు. ఆటిజం పిల్లల్లో కొంతమందికి నార్మల్ ఆక్టివ్ ఉంటుందని కానీ వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలి తల్లిదండ్రులకు అవగాహన లేదని చాలా చాలామంది ప్రముఖ వ్యక్తులను చూసినట్లయితే ఆల్బర్ట్ ఐన్స్టిన్,స్టీవ్ జాబ్స్,ఎలాన్ మాస్క్,అబ్రహం లింకన్ లాంటి ప్రముఖ వ్యక్తులు ఆర్టిజం పారిన పడినప్పటికీ ఉన్నత శిఖరాలను చేరుకోగలిగారని కానీ ఇలాంటి పిల్లలకు ఎలాంటి శిక్షణ ఇచ్చినట్లయితే అభివృద్ధి చెందుతారో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డాక్టర్ రవితేజ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా వచ్చిన డాక్టర్ వికాస్ మానసిక వైద్య నిపుణులు మాట్లాడుతూ ఆటిజం పిల్లల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల వారు నేర్చుకోగలుగుతారని వారిని ఎలాంటి ఒత్తిడికి గురి చేయరాదని ఆటిజం పిల్లలు చిన్న వయసులోనే అది నేర్చుకో ఇది నేర్చుకో అలా ఉండాలి ఇలా ఉండాలి అని ఒత్తిడికి గురి చేస్తారని, ఈ ఒత్తిడి వల్ల వారు నేర్చుకోలేకపోతారని నార్మల్ పిల్లలు నేర్చుకున్నంత స్పీడ్ గా వీరు నేర్చుకోలేరని వీళ్ళకి రిలాక్స్ మూడ్ లోనే శిక్షణ ఇవ్వాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్, స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం పాల్గొన్నారు. అంధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు వారి తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## సొసైటీ మరియు ఐకెపి ఆధ్వర్యంలో

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**రెంజల్, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని రెంజల్,సాటాపూర్, బోర్గం,తాడిబిలోలి, అంబేద్కర్ నగర్ గ్రామాలలో సొసైటీ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ధాన్య కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులు ధాన్యాన్ని విక్రయించాలని అలాగే రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, ఏపీఎం చిన్నయ్య, సొసైటీ చైర్మన్ మొయినుద్దీన్, మండల నాయకులు జావిదోద్దిన్,సాయి రెడ్డి సాయిబాబా గౌడ్,ధనుంజయ్, రాజు, కార్తిక్,యాదవ్, శ్రీకాంత్,రమేష్, సొసైటీ డైరెక్టర్లు సిబ్బంది మరియు మహిళా సంఘాల సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జీవదాన్ హైస్కూల్లో ఘనంగా కేజీ గ్రాడ్యుయేషన్ వేడుకలు





**ఎల్లారెడ్డి ఏప్రిల్- 2( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి జీవదాన్ హై స్కూల్లో ప్రైమరీ విభాగంలో జీవదాన్ ఇన్ఫంటిఅ ప్రైమరీ, కేజీ గ్రాడ్యుయేషన్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కిండర్ గార్డెన్ విద్యను పూర్తిచేసుకున్న చిన్నారులు నల్లనికోటు, టోపీ ధరించి కేజీ పట్టాలను అందుకోవడానికి వేదిక పైకి రాగానే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చప్పట్లతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా హాజరైన అర్డీఓ మన్నే ప్రభాకర్, సీఎంఐ సొసైటీ అధ్యక్షులు పీయూస్ అలెక్స్, విశిష్ట అతిధి సీఎంఐ కౌన్సిలర్ జైక్, సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, పాఠశాల ప్రిన్సిపాల్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ జోబీష్ ఫాదర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ఎల్లారెడ్డి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు సుజిత్, మాజీ మార్కెట్ కమిటీ వెంకట్ రాంరెడ్డిలు చిన్నారులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా అర్డీఓ మన్నే ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల ముఖ్యమన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అర్డీఓ మన్నే ప్రభాకర్, సీఎంఐ సొసైటీ అధ్యక్షులు పీయూస్ అలెక్స్, విశిష్ట అతిధి సీఎంఐ కౌన్సిలర్ జైక్, సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, పాఠశాల ప్రిన్సిపాల్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ జోబీష్ ఫాదర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ఎల్లారెడ్డి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు సుజిత్, మాజీ మార్కెట్ కమిటీ వెంకట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుల సందర్శనలో జిల్లా పౌరసరఫరాల అధికారి

**రాజంపేట, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు రాజంపేటలోని రేషన్ షాపులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రేషన్ పంపిణీ వ్యవస్థ, స్టాక్ నిర్వహణ, లబ్ధిదారులకు సరఫరా సమస్యలపై సమీక్ష నిర్వహించారు. రేషన్ పంపిణీ సమయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి. స్టాక్ నిల్వలు, నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలించాలి, అని ఆయన రేషన్ డీలర్లకు సూచించారు. అలాగే, రేషన్ షాపుల్లో పారదర్శకత మరియు సమర్థతను పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులకు అందుబాటులో ఉండే విధంగా సేవలను మెరుగుపర్చాలని తెలిపారు. ఈ సందర్శనలో స్థానిక అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పనిచేసి, లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని మల్లికార్జున బాబు, సూచించారు.

## సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు పాపన్నగౌడ్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 2.** భువనగిరి నుండి ఎన్నో పోరాటాలు చేసి సమ సమాజ స్థాపన కోసం, బడుగు, బలహీన అభ్యున్నతికి పోరాటం చేసిన మహనీయుడు సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని కామారెడ్డి కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ నిర్వహించింది. సర్వాయి పాపన్న చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, చందర్ నాయక్ లు హాజరయ్యారు.



## నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్

**రెంజల్, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి ):** తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న నిరుపేదలందరికి ప్రతినెల సన్న బియ్యం అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు. బుధవారం రెంజల్ గ్రామంలో గల చౌక ధరల దుకాణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో సన్నబియ్యం పంపిణి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారికి అండగా ఉండేందుకే సన్న బియ్యం పంపిణి పథకాన్ని పథకాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని కొనియాడారు. ఈ గొప్ప పథకాన్ని అమలు చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్ ఎస్సైగా చంద్రమోహన్

**రెంజల్, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):** నిజామాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ గా విధులు నిర్వహించిన కే చంద్రమోహన్ రెంజల్ ఎస్సైగా బదిలీ అయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రేంజల్ లో ఎస్సైగా విధులు నిర్వహించిన సాయన్న ఆదిలాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.





## కొనుగోలు కేంద్రాలపై మహిళా సంఘ సభ్యులకు అవగాహన

**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పెట్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా సమైక్య సభ్యులకు,వివోఏ లకు ఐకేపీ సిబ్బందికి బుధవారం ధాన్యం కొనుగోలుపై తాసిల్దార్ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని లక్ష్యంతో మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని తెలిపారు.మండలంలో ఐకెపికి 11 కొనుగోలు కేంద్రాలను కేటాయించారని వాటిని సమర్థవంతంగా నిర్వహించేందుకు శిక్షణ నిర్వహించారు.నాణ్యత గల ధాన్యము సేకరించాలని, ఆకాల వర్షాలు,వడగండ్ల వానల గురించి రైతులకు అవగాహన కల్పించి నష్టాలను నివారించాలని తెలిపారు. ప్రస్తుతం దొడ్డు రకం వరి ధాన్యం ధర రూ. 2350 ఉందని,సన్నరకం కు రూ.2300 ఉండి రైతులకు అదనంగా బోనస్ ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత,ఏపీఎం జగదీష్ కుమార్, సీసీలు వివోఏలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే మొదటి స్థానం కామారెడ్డి రోడ్ రవాణా శాఖ

మొదటి పేజీ తరువాయి...

జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ పన్నుల వసుఊళ్ళలో ప్రజాప్రతినిధుల సహకారం సైతం ఉందన్నారు. కమర్షియల్ వాహనాదారులు మూడు నెలలకు ఓసారి చెల్లించే టాక్స్ క్రమం తప్పకుండా చెల్లించేందుకు ప్రజాప్రతినిధుల పాత్ర చాలా ఉందన్నారు. కమర్షియల్ వాహనదారులు తమ వాహనాలను వాడనట్లయితే ఆ సమాచారాన్ని వెంటనే ఆర్టీవో కార్యాలయంలో అందజేయాలని తద్వారా ఆ వాహనానికి ఆ మూడు నెలల పన్ను మినహాయింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే హెల్మెట్ లేని వాహనదారులకు 5000 రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తద్వారా రోడ్డు ప్రమాదాలలొ మరణాలను తగ్గించేందుకే తమ ప్రయత్నమని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. హెల్మెట్ లేకపోతే బండి సీజ్ చేయడం లేదా 5 వేల రూపాయల జరమానా విధించడం జరుగుతుందన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించిన తహాశీల్దార్

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్02(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని వదలపర్తి గ్రామంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను తహాశీల్దార్ శ్రీనివాస్ రావు బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ పంపిణీ ప్రక్రియలో పారదర్శకత.. సరైన రికార్డులను నిర్వహించాలని డీలర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా పారదర్శకంగా బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో లబ్ధి దారులకు దొడ్డు బియ్యం పంపిణి చేయరాదు అని అదేశించారు. లబ్ధి దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ చేయాలని అన్నారు.తహాశీల్దార్ వెంట ఆర్ఐ మహామ్మద్, జూనియర్ అసిస్టెంట్ సాయిలు ఉన్నారు.





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్ పూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గుర్ల విమల భర్త,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్ల లక్ష్మయ్య బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందడంతో,స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బుధవారం సాయంత్రం లక్ష్మయ్య ఇంటికి వెళ్లి లక్ష్మయ్య భౌతిక కాయంపై పూలమాలలు వేసి,ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి నివాళులు అర్పించారు. గొర్ల లక్ష్మయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి, అన్ని విధాల వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి, జలాల్ పూర్ మాజీ సర్పంచ్ ధారబోయిన కృష్ణ,ఆత్మకూర్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ నాయకులు దుర్గారెడ్డి,ఎండి ఫరీద్, బాబు రావు వంశీ కృష్ణ గౌడ్, తదితరులు ఉన్నారు.



## రెవెన్యూ వసూళ్లలో కామారెడ్డి ఆర్టీఏ రాష్ట్రంలోనే ఫస్ట్

**కామారెడ్డి ప్రజాజ్యోతి రూరల్ ఏప్రిల్ 3** రెవెన్యూ వసూళ్లలో కామారెడ్డి ఆర్టీఏ రాష్ట్రంలోనే టాప్లో నిలిచింది. ఈ మేరకు డీటీఓ శ్రీనివాస్ రెడ్డి బుధవారం జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు, ఏఎంవిఐలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్

**రెంజల్, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి ):** తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న నిరుపేదలందరికి ప్రతినెల సన్న బియ్యం అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు. బుధవారం రెంజల్ గ్రామంలో గల చౌక ధరల దుకాణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో సన్నబియ్యం పంపిణి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారికి అండగా ఉండేందుకే సన్న బియ్యం పంపిణి పథకాన్ని పథకాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని కొనియాడారు. ఈ గొప్ప పథకాన్ని అమలు చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించిన తహాశీల్దార్ దశరత్

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 02.** పెద్ద కొడపగల్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో రేషన్ దుకాణంలో బుధవారం సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను తహాశీల్దార్ దశరత్ పరిశీలించారు. పంపిణీ ప్రక్రియలో పారదర్శకత.. సరైన రికార్డులను నిర్వహించాలని డీలర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా పారదర్శకంగా బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో లబ్ధి దారులకు దొడ్డు బియ్యం పంపిణి చేయరాదు అని అదేశించారు. లబ్ధి దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో రేషన్ డీలర్లు, లబ్ధి దారులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో బీసీల పోరుగర్జనలో నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42శాతం కు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నినదించిన మేమెంతో మాకు అంత వాటా అనే నినాదంతో ఢిల్లీలో బుధవారం చేపట్టిన బీసీల పోరు గర్జన లో నిజామాబాద్ జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీ పోరు గర్జన పేరుతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొన్న నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్, కరిపె రవీందర్, చంద్రమోహన్, శ్రీలత, చంద్రకాంత్, సిరివేణు, సంతోష్, వాల్మీకి నరేష్, మురళి, అజయ్, వాసం జయ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్02(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి గౌడ్,ప్రధాన కార్యదర్శి వంశీ గౌడ్,నాయకులు శ్రీనివాస్ గౌడ్,ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్న కొడపగల్‌లో సన్న బియ్యం పంపిణీ

### సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి

పిట్లం మండలంలోని చిన్న కొడపగల్ గ్రామంలో బుధవారం సన్న బియ్యంను సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత.... నిరుపేదలకు నాణ్యమైన సన్న బియ్యని అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.గ్రామాలలోని రేషన్ బియ్యం షాపులలో సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ సాయి రెడ్డి, మాజీఎంపీటీసీ వెంకట్ రాంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాయినాథ్, సొసైటీ డైరెక్టర్ గంగారెడ్డి, గ్రామ సెక్రెటరీ కృష్ణ, సొసైటీ కార్యదర్శి హన్మండ్లు నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట జ్వాల దొడ్డి కొమురయ్య

## ఏప్రిల్ 3న దొడ్డి కొమురయ్య జయంతి..!

### జె.జె.సి.పి.బాబూరావు రీసెర్చ్ స్కాలర్



**రామారెడ్డి ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)** నిజాం నిరంకుశత్వాన్ని, దొరల దాష్టీకాలను మరియు భూస్వాముల ఆగడాలను వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే ప్రముఖ స్థానాన్ని సముపార్జించుకుని నిత్యనూతన చైతన్య స్రవంతిగా వెలుగొందుతూనే ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో 'దున్నేవాడిదే భూమి' అనే నినాదం మార్మోగిపోయింది. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేయబడ్డాయి. 'బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా' అన్న పీడిత ప్రజానీకం దొరల, భూస్వాముల, పెత్తందారుల అరాచకాలను అంతమొందించారు. వేలాది గ్రామాలు వెట్టి చాకిరి నుండి విముక్తి పొందాయి.

### తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర..!

అనగానే మొట్టమొదటగా స్ఫురించే విప్లవ జ్వాల దొడ్డి కొమురయ్య. అందువలన తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం 'భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం' అనే నినాదాలుగా మారుమోగి ఉద్యమం సాయుధ పోరాటంగా మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణం అని చెప్పవచ్చు. జనగామ జిల్లా లోని కడివెండి గ్రామంలో కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబములో దొడ్డి కొమురయ్య 1927 ఏప్రిల్ 3 నాడు జన్మించాడు.

### తెలంగాణలో భూస్వామ్య పాలనకు..!

వ్యతిరేకంగా పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య. విస్నూర్ గ్రామంలోని దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి ప్రజల పట్ల అతి క్రూరంగా వ్యవహరించేవారు. ఆయన తల్లి జానకమ్మ దొరసాని కడివెండి గ్రామంలో ఉండి ప్రజల చేత 'దొరసాని' అని పిలిపించుకునేది. ఆమె కడివెండి గ్రామాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకొని ప్రజానీకం పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించేవారు. అలాగే నిజాంకు తొత్తులుగా ఉన్న దొరలు, భూస్వాములు ప్రజలపై జులుం చెలాయించేవారు.

### ఈ అణచివేతలని ఎదుర్కోవడానికి..!

1944 భువనగిరి ఆంధ్ర మహాసభ ఆశాకిరణంగా నిలిచింది. దొరలు - భూస్వాములు కొనసాగిస్తున్న దోపిడి - దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆరుట్ల రాంచంద్రారెడ్డి కడివెండి గ్రామ ప్రజలకి చైతన్యాన్ని రగిలించారు. గొల్ల, కురుమల నాయకుడు గాను, ఆంధ్ర మహాసభలో సభ్యుడిగాను ఉన్న తన అన్న దొడ్డి మల్లయ్య ప్రభావంతో దొడ్డి కొమురయ్య ఆ సంఘంలో చేరి దొరలకు వ్యతిరేకంగా పోరాడాడు. తెలంగాణ ప్రాంతం అంతా ఆంధ్ర మహాసభ నాయకత్వంలో సంఘాన్ని ఏర్పరుచుకొని వెట్టిచాకిరి రద్దు కోసం ఉద్యమబాట పట్టింది. దీనిని సహించని దొరలు ఉద్యమాన్ని అణచడం కోసం అనేక పన్నాగాలు పన్నారు.

### వందలాది మంది ప్రజలు...!

రైతులు సంఘం పిలుపు అందుకొని 1946 జూలై 4 సాయంత్రం కడివెండి గ్రామంలో దొడ్డి మల్లయ్య నేతృత్వంలో ఊరేగింపుతో బయలుదేరారు. విస్నూరు రామచంద్రారెడ్డి రౌడీలు 40 మంది ఎలాంటి హెచ్చరికలు లేకుండా కాల్పులు జరిపారు. ఆ కాల్పులలో దొడ్డి కొమురయ్య కడుపులోకి తూటా దిగడంతో ఆయన కుప్పకూలి 'ఆంధ్రమహాసభకు జై', 'కమ్యూనిస్టు పార్టీకి జై' అని నినదిస్తూ వీర మరణం పొందాడు. తెలంగాణ రైతాంగ పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తిగా దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు.

### దొడ్డి కొమురయ్య మరణ వార్తతో...!

చుట్టుపక్కల గల గ్రామాల ప్రజలంతా ఆవేశపూరితులై కడివెండి గ్రామానికి చేరుకుని ప్రతీకార చర్యలలో భాగంగా కర్రలు, బడిశెలు, గునపాలు అందుకుని దొర గూండాలను తరిమికొట్టారు. దొడ్డి కొమురయ్య బలి దానం తెలంగాణ సాయుధ పోరాటానికి ఆజ్యం పోసింది. క్రమంగా సంఘం పిలుపుతో ప్రజలు సాయుధ మార్గం దిశగా ఉద్యుక్తులు అయ్యారు. ఆ రకంగా దొడ్డి కొమురయ్య హత్యతో శాంతియుతంగా సాగుతున్న రైతాంగ ఉద్యమం సాయుధ విప్లవోద్యమంగా మారింది. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడుగా ప్రజా హృదయాలలో చిరస్మరణీయమైన స్థానాన్ని పదిలపరచుకున్న దొడ్డి కొమురయ్య జయంతి (ఏప్రిల్ 3) మరియు వర్ధంతి (జూలై 4) లను అధికారికంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2 నాడు ఉత్తర్వులు జారీ చేసి అందుకు అనుగుణంగా ముందుకు సాగుతుండడాన్ని 'ప్రజా పోరాటాల విజయాలను సమున్నతంగా ఎత్తిపడుతుంది' అని సగర్వంగా చెప్పవచ్చు. అదేవిధంగా జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరుని పెట్టాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.



# హెచ్‌సియూ భూముల నుండి బుల్డోజర్లను వెనక్కి పిలిపించాలి

## విద్యార్థులపై పోలీసు నిర్బంధాన్ని ఎత్తివేయాలి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల నుండి తక్షణమే బుల్డోజర్లను వెనక్కి పిలిపించాలని,విద్యార్థులపై పోలీసు నిర్బంధాన్ని ఎత్తివేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం. ఎం.సుధాకర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో అనేక రకాల వృక్షాలకు జంతువులకు పర్యావరణానికి నిలయంగా ఉన్న భూముల్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం సరైంది కాదన్నారు. పండగ సెలవురోజు,అర్ధరాత్రి సమయంలో బుల్డోజర్లతో పర్యావరణ విధ్వంసానికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. ఈ విధ్వంస కాండను నిరసించిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేస్తూ అక్రమ కేసులు పెట్టి,జైలుకు పంపడం అన్యాయమన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యతంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జిని ఖండిస్తున్నామన్నారు. ఒకవైపు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్ సంస్కృతిని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ,తాను అధికారంలో ఉన్న రాష్ట్రంలో అదే బుల్డోజర్ పద్ధతులను పాటించడం ఆ పార్టీ ద్వంద వైఖరిని తెలియజేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బేషజాలకు పోకుండా,హెచ్సీయూ విద్యార్థులతో విద్యార్థి సంఘాలు,రాజకీయ పార్టీలతో చర్చలు జరిపి తగు పరిష్కారం రూపొందించాలన్నారు. తక్షణమే చెట్ల తొలగింపు ప్రక్రియను ఆపేసి,విద్యార్థులపై నిర్బంధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిచో విద్యార్థులు,ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్,పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా,టియుసిఐ జిల్లా నాయకుడు ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.






# హెచ్‌సీయు భూముల అమ్మకాలపై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

## ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల యూనివర్సిటీ భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి అధ్వర్యంలో గిరిరాజ్ డిగ్రీ కాలేజ్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ నిన్న యూనివర్సిటీలో భూములను చదును చేస్తున్న జెసిబిల అడ్డుకోవడానికి భూములను రక్షించుకోవడానికి వెళుతున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అడ్డుకొని ఇష్టానుసారంగా వారిని అరెస్ట్ చేయడం సరికాదని,ప్రజా పాలనలో విద్యార్థులపై ఉక్కు పాదం మోపడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం యూనివర్సిటీ భూముల అమ్మకాలపై మొండిపట్టుకు పోకుండా యూనివర్సిటీలో ఉన్నతమైన ప్రమాణాలు, పరిశోధనలతో, నాణ్యమైన విద్యతో దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ప్రత్యేకమైన గుర్తింపు పొందని,భవిష్యత్తులో మరిన్ని రీసెర్చ్ సెంటర్లు,ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తే వందలాది ఎకరాల భూమి అవసరం ఉంటుందని, యూనివర్సిటీ భూముల రక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని,రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యశాఖ పెట్టుకుని ఇలా యూనివర్సిటీ భూములు అమ్మడం సిగ్గు చేటని అన్నారు. భూములు అమ్మడానికే రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకున్నాడని,ప్రభుత్వ ఏడో గ్యారెంటీ యూనివర్సిటీ భూమి అమ్మడమేనా అని ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పి విద్యార్థులు ఉండే యూనివర్సిటీలో వందలాది పోలీసులతో పాలన చేయడం దుర్మార్గమని, ఇది ప్రజా పాలన కదాని పోలీసుల పాలనగా మారిందని,వెంటనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాల నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి,నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ,నాయకులు వంశీ,శివాజీ,రమేష్, తేజు తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాప్ యజమానికి కత్తితో బెదిరించిన వ్యక్తి రిమాండ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** వైన్ షాపునకు వెళ్లి కత్తితో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు. గతనెల 31వ తేదీన బోధన్ రోడ్డులో ఉన్న దుర్గా వైన్స్ కు షేక్ అల్తాఫ్ అనే వ్యక్తి వెళ్లి మద్యం విక్రయిస్తున్న సతీశ్ రెడ్డి, నాగరాజును బెదిరించాడు. డబ్బులు ఇస్తారా? లేదా అంటూ వైన్ షాపు నిర్వాహకులతోపాటు అక్కడికి మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వారిని కూడా అల్తాఫ్ కత్తితో బెదిరించాడు. పసునూరి విశ్వక్ కాంత్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు అల్తాఫ్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ హెచ్ వో తెలిపారు.